తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
22 అక్టోబర్ 2026

పేజీలు - 12



## దసరా వచ్చిందయ్యా...

# సరదా తెచ్చిందయ్యా..

- **అంబరాన్నంటిన దసరా సంబరాలు...**

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 21(జనంసాక్షి):** దసరా పండుగ వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. సిహెచ్పి లో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏరియా జిఎం రాధాకృష్ణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మెన్ గోడిసేలా సంధ్యారాణి-రాజారమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, జమ్మి పూజలో పాల్గొని దుర్గాదేవిని దర్శించుకున్నారు. పుర ప్రజలు సిహెచ్పి ఆవరణంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని జమ్మి ఆకు ఒకరికొకరు ఇచ్చుకుంటూ అలై బలై చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చిన యువతీ యువకులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు పుర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు



- **ఉరుసు రంగలీల మైదానంలో రావణవధ**
- **రావణుడి ప్రతిమకు నిప్పంటించిన మాజీ మంత్రి కొండా సురేఖ, కుడా చైర్ పర్సన్ సుధారాణి, వరంగల్ కలెక్టర్ సత్యశారద, సీపీ శ్వేత**
- **పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**
- **ఆకట్టుకున్న బాణాసంచా, నృత్య కార్యక్రమాలు**



**వరంగల్ బ్యూరో అక్టోబర్ 21 (జనం సాక్షి)** : విజయదశమి సందర్భంగా వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో దసరా వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ, కుడా చైర్ పర్సన్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రణాళిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, వరంగల్ కలెక్టర్ సత్యశారద, సీపీ ఎన్. శ్వేత, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న తదితరులు రావణుడి ప్రతిమకు నిప్పంటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ గారు మాట్లాడుతూ మిగతా 2లో..



# భూపాలపల్లిలో ఘనంగా విజయదశమి వేడుకలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రావణ వధ, దసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ, దసరా ప్రతీకలని అన్నారు. సింగరేణి, జెన్కో సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రావణ దహనం ద్వారా మనలోని అహంకారం, దురాశ వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే సందేశం ఉందన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం, మహిళా శక్తిని గౌరవించడం తెలంగాణ సంస్కృతి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

- **శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం**
- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, (జనంసాక్షి) :** సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

బుధవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం, నావికాదళం, వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా, దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, పోలీసు శాఖ నిరంతర కృషి, అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను, నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సామాజిక బాధ్యత, పౌర స్పృహతో నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో సమస్యలను తగ్గించి, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.... 1959 అక్టోబర్ 21న భారత సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా, మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని, ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత ఆశయం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అంకితభావంతో పని చేస్తారని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతీ పోలీస్, సైనిక జవాను త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. విధులలో ఉండే సిబ్బంది అంతా పూర్తి మనస్ఫూర్తిగా, అంకితభావంతో పని చేస్తూ పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా వారు పేర్కొన్నారు.భద్రకాళీ అమ్మవారి దయ వలన వర్షాలు కురవాలి రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంద కూడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ రథ యాత్ర అనవాయితీ గా కొనసాగుతుందని వారు అన్నారు. ముఖ్య మంత్రి గారి ఆదేశాల మేరకు ఎల్ నినో ప్రభావం వలన ప్రజలు నీటి వృధాను , కరెంటు వాడకాన్ని తగ్గించాలన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ గారు మాట్లాడుతూ వారి చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఉర్సు రంగలీల మైదానం లో ఆది నుంచి వచ్చే సంప్రదాయాలను నాటికి కన్నుల పండుగ జరుగుతుందన్నారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు మాట్లాడుతూ మైసూర్ తర్వాత రంగలీలా మైదానం లో జరిగే అతి పెద్ద వేడుక అని పేర్కొన్నారు. అందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. రాముడు దేవుడు అయ్యారని, అది వారు సుగుణాల కారణం గా వారిని దేవుడుగా కొలుస్తున్నారని వారు పేర్కొన్నారు.సిపి శ్వేతా మాట్లాడుతూ చెడు పై మంచి సాధించే విజయంగా విజయదశమిగా పండగ చేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, వరంగల్ ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.ఉర్సు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన వేడుకలతో రంగలీలా మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భారీ బాణాసంచా తోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గోపాల్ నవీన్ రాజు, కమిటి అధ్యక్షులు నాగపూరి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మధుసూదన్ , ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, తదితరులు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, నగర ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ

**మరిపెడ అక్టోబర్ 18(జనం సాక్షి) :** మండలంలోని అన్ని గ్రామాలల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలు నిర్వహించారు , మండల కేంద్రంలోని ఎంపిడీవో ప్రాంగణం లో దుర్గ నవరాత్రి లో భాగంగా దుర్గమ్మ సన్నిధిలో బుధవారం సద్దుల బతుకమ్మ సంబురాలను మరిపెడ మున్సిపాలిటీలో చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ్ చందర్ నాయక్ ముఖ్య అతిధి గా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మరిపెడ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో వైస్ చెర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న, పానుగోతు రాములు, మెరుగు రాము, తదితరులు ఉన్నారు.



## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ

**చెన్నారావుపేట, అక్టోబర్ 21 ( జనం సాక్షి):** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజను నిర్వహించారు. మంగళవారం దసరా పండుగ వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్ వేద పండితులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రిల మంత్రోచ్ఛారణల నడుమ ఆయుధ పూజను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఇస్తారి, శ్యామ్, జ్ఞానేశ్వర్, నరేష్, వెంకటేశ్వర్లు, ఉస్మాన్ అలీ, జగదీశ్, రాజు, యాకన్న, సురేష్, పూలమ్మ, ఆగయ్య, హట్టి, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో విజయదశమి వేడుకలు



దేవరుప్పుల, అక్టోబర్ 21 (జనం సాక్షి): విజయదశమి సందర్భంగా దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చింతరాజు ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఆయుధాలకు పూజలు చేసి, విధి నిర్వహణకు పునరంకితమయ్యారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ అప్పయ్య

**నడికుడలో ప్రారంభం సిద్ధంగా ఉన్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిశీలన**



నడి కూడ అక్టోబర్ 21 (జనం సాక్షి) : బుధవారంహనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య నడి కూడ మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెల్లంపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రొటీన్ ఇమ్యునైజేషన్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందుతున్నాయా, టీకాల కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను పర్యవేక్షించారు. అర్హులైన చిన్నారులందరికీ పూర్తిస్థాయిలో టీకాలు అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం త్వరలో ప్రారంభించనున్న నూతన నడికూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని తరలించే ప్రక్రియను పరిశీలించారు. నూతన ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయంతో సేవలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, టీకాల కార్యక్రమంతో పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

## రంగసాయిపేటలో వైభవంగా జమ్మి పూజ

**బొడ్రాయి వద్ద దసరా వేడుకలు**



**ఖిలా వరంగల్ మండలం, అక్టోబర్ 21 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలో మంగళవారం సాయంత్రం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద ఉన్నటువంటి బొడ్రాయి వద్ద రాష్ట్ర బిజెపి నాయకుడు కొల్లూరు యోగానంద్ ఆధ్వర్యంలో దసరా వేడుక నిర్వహించారు అంతకుముందు రామాలయంలో అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు జమ్మి పూజ నిర్వహించారు. అనంతరం బొడ్రాయి ముందు బలిహరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి యోగానంద్, తో పాటు నాగెల్లి సత్యనారాయణ, సోమ అనిల్, సాంబశివుడు, నిరంజన్, రాజు బిస్కెట్ రవి, చందర్, కొల్లూరి శ్రీనివాస్, రామ్ చరణ్, తోషిత్ నందన్, జమున, అర్చన, రమాదేవి, లక్ష్మీదేవి ,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు



**మల్హర్,అక్టోబర్ 21( జనం సాక్షి) :** మండల కేంద్రమైన తాడి చెర్ల గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దసరా వేడుకలు తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘ పెద్దమనుషులు ఆధ్వర్యంలో సెమీ వృక్షానికి పూజలు చేసి ముదిరాజు కులస్థుల ఆధ్వర్యంలో జంబి చెట్టుకు చేయవలసిన పూజ సామాగ్రితో ముదిరాజ్ సంఘ పెద్దమనుషుల సమక్షంలో చేసినారు. అనంతరం గ్రామంలో దసరా పండగ సందర్భంగా గ్రామస్తులు పరస్పరం జంబి ఆకులు పెట్టుకుని అలైబలైతో సోదర భావం పెంపొందించుకున్నారు. విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా నిలుస్తుందని ప్రజలందరికీ జీవితాల్లో సుఖసంతులు వెల్లివిరియాలని ఆకర్షించారు. మండల ప్రజలంతా ఐక్యమత్యంతో మెలగాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య పేర్కొన్నారు. మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ మలహాల్ రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మల్కామోహన్ రావు, ఆకుల శ్రీనివాస్,కుంట సదానందం ముదిరాజ్, ముదిరాజ్ పెద్దమనసులు చొప్పరి రాజేందర్, కారుపాకాల మొగిలి, ఆకుల రాజేశం, గోసుకుల రవీందర్, ఆకుల నర్సింగం, ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు, బొంతల శంకర్, ఆకుల సది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జనోత్సవం!



**వరకాల, అక్టోబర్ 21,(జనంసాక్షి):** పరకాల పట్టణంలో దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవాని కుంకుమేశ్వర దేవస్థానంలో కొలువైన దుర్గామాత నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. చివరి రోజు అమ్మవారికి మహా హారతి, పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి బయలుదేరారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాహలం, జై దుర్గా నినాదాల నడుమ అమ్మవారి ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా సాగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూలు, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# అనుబంధ సంఘాల బలోపేతంతోనే పార్టీ బలం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**ఆత్మకూర్, అక్టోబర్ 21 (జనం సాక్షి):** అనుబంధ సంఘాల బలోపేతంతోనే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే నివాసంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను గ్రామ గ్రామాన వేసి వాటిని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నేతలను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందరూ యూత్ కాంగ్రెస్ నేతలకు సహకరించి అందరూ కలిసి ఏకగ్రీవంగా అనుబంధ సంఘాలు వేసుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారము నుంచి పరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో అనుబంధ సంఘాల కమిటీలను వర్గాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ సమక్షంలో ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అందుకు పరకాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా,యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు అందరూ సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలని అందరూ యూత్ కాంగ్రెస్ నేతలకు సహకరించాలని సూచించారు.



## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేయించుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్ లాల్

**వెంకటాపూర్ (రామప్ప ), అక్టోబర్ 21(జనం సాక్షి):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ములుగు జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్ లాల్ సూచించారు. బుధవారం వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో ఆయన పర్యటించి పట్టభద్రులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జవహర్ లాల్ మాట్లాడుతూ దేశంలో అవినీతికి తావివ్వని మోదీ పాలనను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంకోసం తహతహ లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూడడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. సుదీర్ఘ కాలం పాలించి, పలు అవినీతి కుంభకోణాల్లో చిక్కుకొని విలవిలాడుతున్న కాంగ్రెస్ ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని బిజెపి పాలను చూసి తట్టుకోలేక దేశ వ్యతిరేకులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూడటం సరైంది కాదని ఆరోపించారు. అలాంటి వారికి బుద్ధిచెప్పి ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలపాలని చూస్తున్న మోదీ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అల్లే శోభన్ ,శ్రీధర్,శరత్,మెరుగు కృష్ణ ,సోనా సింగ్,రాజు, రూప్సింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.పట్టభద్రులందరూ ఓటు నమోదు చేయించుకోవాలి



## కొల్లూరి లక్ష్మమ్మకు ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు

**దేవరుప్పుల, అక్టోబర్ 21 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లూరి సోమయ్య మాతృమూర్తి కొల్లూరి లక్ష్మమ్మ మృతి పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. చౌడూరు గ్రామంలోని సోమయ్య నివాసానికి వెళ్లిన ఆయన లక్ష్మమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, ఎలా సుందర్ బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీలో 6 నూతన స్వచ్ఛ ఆటోలకు పూజ

**పరకాల,అక్టోబర్ 21 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త సేకరణ కోసం నూతనంగా కేటాయించిన 6 స్వచ్ఛ ఆటోల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పరకాల మున్సిపాలిటీలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ కోసం నూతనంగా కేటాయించిన స్వచ్ఛ ఆటోల పూజా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పవన్, చైర్ పర్సన్ పావుశెట్టి సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఆటోల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం ఆరు స్వచ్ఛ ఆటోలను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఆటోల ద్వారా ప్రతి వార్డులో ప్రతిరోజూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. ప్రజలు కూడా చెత్తను వేరుచేసి సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎల్లాయగూడెంలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో రావణావధ



**చెన్నారావుపేట, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** దసరా పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాలలో మంగళవారం దసరా పండుగను పురస్కరించుకొని ప్రజలు నూతన వస్త్రాలు ధరించి సాయంత్రం వేళల్లో గ్రామ బొడ్రాయిల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు సొరకాయలు కోసి, జంతుబలులను నిర్వహించి షమీ పూజ చేపట్టారు. షమీ పూజ అనంతరం జమ్మి ఆకు కోసం గ్రామాలలోని ప్రజలు ఎగబడ్డారు. అలాగే పలు గ్రామాలలో రావణ సుర వధ కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేకంగా తయారు చేసిన రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో దుర్గామాత యూత్ కమిటీ ఆధ్వర్యంలో రావణావద కార్యక్రమాన్ని అత్యంత వైభోపేతంగా చేపట్టారు. గ్రామాలలోని దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పొన్నాల గోవర్ధన్ పోలీస్ సిబ్బందితో గ్రామాలలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఉప్పరపల్లి యువత దసరా వేడుక అలయ్ బలయ్

- మంచిని పంచుదాం -- చెడును ప్రాలదోలుదాం...
- ఉప్పరపల్లి ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్...



చెన్నారావుపేట, అక్టోబర్ 21 ( జనం సాక్షి): దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పరపల్లి ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలంతా పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో మెలగాలని, కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. అలయ్ బలయ్ కార్యక్రమం ద్వారా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, స్నేహసంబంధాలను బలోపేతం చేసుకోవడం మన తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకత అని పేర్కొన్నారు. మంచిని పంచుదాం చెడును ప్రాలదోలుదాం ప్రేమను పెంచుదాం ఐక్యతను చాటుదాం అనే సందేశంతో యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పండుగలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా మనుషుల మధ్య అనుబంధాలను పెంపొందించి సమాజంలో సంతోషం, సౌభ్రాతృత్వం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ పట్టె రవి కిరణ్ రెడ్డి, తాటికొండ కోటి, కుక్కల నరేష్, డీలర్ రాజు, కొన్ రెడ్డి చిన్నరాజు, పెద్దరాజు, పొలాటి రాకేష్ రెడ్డి, గుళ్ళపల్లి స్వామి, రెడ్డబోయిన రాజు, కుక్కల కుమార్, సంగెం అనిల్ లు పాల్గొన్నారు.

## పల్లెల్లో దసరా సందడి

**దేవరుప్పుల మండలవ్యాప్తంగా ఘనంగా విజయదశమి వేడుకలు**

**దేవరుప్పుల, అక్టోబర్ 21 (జనం సాక్షి):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండలవ్యాప్తంగా దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా ప్రజలు సంప్రదాయబద్ధంగా శమీ పూజలు నిర్వహించారు. జమ్మి ఆకులను ఒకరికొకరు అందించుకుంటూ దసరా శు భాకాంక్షలు తెలుపుకున్నారు. విజయదశమి శుభప్రదమనే నమ్మకంతో కొత్త పనులకు శ్రీకారం చుట్టారు. పండుగ వేడుకలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి, పండుగ ఉత్సాహం నెలకొంది.



## తెలంగాణ రక్షక సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గంధసిరి వేణు



**మహబూబాబాద్, అక్టోబర్ 21(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలినాళ్ల నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడు గంధసిరి వేణుకు మరో కీలక బాధ్యత దక్కింది. తెలంగాణ రక్షక సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గంధసిరి వేణు ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా తొలినాళ్ల నుంచి తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన తన వంతు కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం, ప్రజల ఆకాంక్షల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ జాగృతి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. తెలంగాణ ఉద్యమంతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ జాగృతి ద్వారా కొనసాగి, ప్రస్తుతం తెలంగాణ రక్షక సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే స్థాయికి చేరడం ఉద్యమకారుడిగా ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భావిస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణకు, తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తానని గంధసిరి వేణు ఆకాంక్షించారు. ఎన్నిక చేసిన కల్వకుంట్ల కవితకి ధన్యవాదములు తెలిపారు.

# మంత్రి సీతక్కను కలిసిన (టీజేఏ) ములుగు జిల్లా నూతన కమిటీ

- శాలువాలతో సన్మానించి అభినందించిన సీతక్క
- జర్నలిస్టుల సంక్షేమానికి సహకారం అందిస్తా
- జర్నలిస్టులకు మంత్రి సీతక్క భరోసా



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 21(జనం సాక్షి):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను మంగళవారం సాయంత్రం ములుగు లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభమని ఆమెకొనియాడారు. తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లాలో నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ కార్యవర్గానికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు.ములుగు జిల్లాలోని అన్ని యూనియన్ లతో మమేకమై జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకునేలా చూస్తామని అన్నారు.తన వంతు సహాయ సహకారాన్ని ఎల్లవేళలా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు అందిస్తానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా,ఇల్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కృషి చేస్తామని,జిల్లాలో మీడియా రంగ అభివృద్ధికి ఆవశ్యకమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మంత్రికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మాదిగల హక్కులకోసం ఉద్యమించాలి

**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 22(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామ పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు వెంకటాపురం మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులుయాసం రమేష్ మాదిగపాల్గొని మాట్లాడుతూ మన జాతి సమగ్ర అభివృద్ధికి, పీడిత వర్గాల పురోభివృద్ధికి, కుల, మత, ఆర్థిక, లింగ వివక్షతలు లేని సమసమాజ నిర్మాణానికి విద్యార్థి శక్తి అత్యంత శక్తిగా ఎదగాలనిఅన్నారు. మాదిగ విద్యార్థులు విద్యలో ప్రతిష్టంగా రాణిస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని తెలిపారు.మాదిగ విద్యార్థులు అత్యధికంగా చదివి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు పొందాలని అత్యధికంగా ఆర్థికంగా మాదిగ జాతి బలపడాలని దానికి విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నం నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చెన్నం తిరుపతి మాదిగ,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం మాదిగ,గ్రామ విద్యార్థులు యాసం స్పందన మాదిగ, కోకిల దినాకర్ మాదిగ, చెన్నం ఆదిత్య మాదిగ, చెన్నం దినాకర్ మాదిగ, చెన్నం సంగీత మాదిగ, చెన్నం చరణ్య మాదిగ, చెన్న మోక్ష వరుణ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గామాత అమ్మవారికి వీడ్కోలు....

**చెన్నారావుపేట, అక్టోబర్ 21 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయం, ఎల్లాయగూడెం, అక్కల్ చెడ తదితర గ్రామాలలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సిద్దేశ్వర ఆలయం అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారి విగ్రహాలను మహిళల కోలాటాలతో ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మంచోజు మనోజ్ కుమార్, సంకెళ్ల శ్రీకాంత్, షేక్ ఖయూజ్ పాల్గొన్నారు.

## నేడే జాతీయ స్పర్శ లెప్రసీ సర్వే

**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 21(జనం సాక్షి) :** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు , ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలం ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గ్రామాలలోజాతీయ స్పర్శ లెప్రసీ సర్వే తేదీ 22-10-2026 నుండి జరుగుతుందని ప్రజలు అందరు సహకరించగలరని కోరారు. జాతీయ స్పర్శ లెప్రసీ సర్వే 22.10.2026 నుండి 14.11.2026 వరకు ఉదయం 6:00 గంటల నుండి 9:00వరకు ఇంటింటి సర్వే నిర్వహించ నున్నట్లు తెలిపారు.స్పర్శ లేని మచ్చలు, సర్వ చర్మంపై స్పర్శ లేని రాగి మచ్చలు, కాళ్లు,లేదా చేతులు, కండరాల్లో బలహీనత ఉన్నవారిని గుర్తించి వారికి ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యశాలలో వైద్యాధికారి సంప్రదించగలరని అన్నారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ సర్వే పాల్గొనాలని జిల్లా అధికారులు, వైద్యాధికారి, వైద్యసిబ్బందికి ఆదేశించించారు.

# శ్రీదేవి దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**పర్వతగిరి, అక్టోబర్ 21 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు చేసుకొని శోభాయాత్రకు సిద్ధంగా ఉన్న సందర్భంగా అమ్మవారి మండపాన్ని సందర్శించి, శ్రీదేవి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా శ్రీదేవి దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లెడ శ్రీరామ యూత్ కమిటీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగల్లులో ఘనంగా రావణ దహన వేడుకలు

**రూ.. 2 లక్షలు విరాళం ఇచ్చిన పడిదల నవీన్ రావు**



**పర్వతగిరి, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో జరిగిన రావణ వధ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర యువనాయకుడు పడిదల నవీన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దసరా పండగను గ్రామంలో ఇంత నిలకడగా, ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారూ యువసేన కమిటీ అభివృద్ధికి గత సంవత్సరం తాను ఇచ్చిన హామీ మేరకు పడిదల నవీన్ రావు గారు రూ..2,00,000/- (రెండు లక్షల రూపాయలు)నగదును విరాళంగా (డొనేషన్)కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇటీవల చనిపోయిన (తల్లి తండ్రులు) కీ.. శేలు.. ఉడుతల మౌనిక - సుధాకర్ కుమారులు ఉడుతల శివ, అన్విక్ దత్తత తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు స్థానిక సర్పంచ్ తొర్రి పద్మ కుమార్ యాదవ్ మాల్యాతండ సర్పంచ్ భూక్యా మంజుల - శ్రీనివాస్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై రాజ్‌కుమార్‌కు వడ్లకొండ గ్రామస్తుల ఘన సన్మానం



**పర్వతగిరి అక్టోబర్ 21 (జనంసాక్షి) :** పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌కుమార్‌ను వడ్లకొండ మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్‌కు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బైరి మహేష్, దాడి వినయ్, సాయి, ప్రణయ్, నవీన్, పల్లె రాకేష్, చింతకాయల దేవేందర్, రమేష్, పోకల రాకేష్, కందికొండ అఖిల్, మేకల వినయ్, శ్రీరాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై గోవర్ధన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్ ను అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఆయనకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామ మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, ధర్మ తండా గ్రామ సర్పంచ్ బోడ రవి, భూక్య భాస్కర్, ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య శంకర్, గ్రామ ఉపసర్పంచ్ బాదావత్ బిక్షపతి, బోడ స్వామి, శ్రీను, భూక్య వాల్ సింగ్, భూక్యరాజు, సబావట్ మంగ్య, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల వ్యాప్తంగా ఘనంగా దసరా ఉత్సవాలు



**గంగారం అక్టోబర్ 21 (జనం సాక్షి) :** గంగారం మం డలంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా పెద్దఎల్లాపురం గ్రామంలో రావణాసురుని విగ్రహ దహన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహనం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ ఉప సర్పంచ్ రాధారపు కొమురయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దసరా వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# పీఎంజేజేబీవై బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

- ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందాలి
- ఎస్‌బిఐ మేనేజర్ రోహిత్

జైనూర్, అక్టోబర్ 21(జనంసాక్షి) ప్రతి ఒక్కరూ బీమా పథకాల ద్వారా ఆర్థిక భద్రత పొందేలా అవగాహన పెంపొందించుకోవాలని జైనూర్ ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ రోహిత్ సూచించారు. ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా బీమా పథకాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. బుధవారం, జైనూర్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) శాఖలో జైనూర్ మండలానికి చెందిన గోదమలే ప్రకాష్,అడే జీవన్‌కు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం కింద రూ.2 లక్షల చొప్పున బీమా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు,



సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ మేనేజర్ రోహిత్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అనుకోని పరిస్థితులు ఎదురైనా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో బీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉండే ప్రభుత్వ బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తమకు అందుబాటులో ఉన్న బీమా పథకాల గురించి బ్యాంకు అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు బీమా ప్రాధాన్యతను గుర్తించి, తమ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన బీమా రక్షణ పొందాలని కోరారు. బీమాపై అవగాహన కలిగి ఉండటం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ క్రాంతి రేఖ లీడ్ బ్యాంక్ మేనేజర్ జనార్దన్, ఐకేపీ ఏపీఎం శ్రీకాంత్, జైనూర్ సీఎఫ్ఎల్ కౌన్సిలర్ చంద్రశేఖర్, జంగు వికాస్ (ఎన్జి హెచ్ఆర్ఏ)హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి,గిరే సుధాం తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్‌లో చేరిన రాంజీగూడ నాయకులు

సిరికొండ అక్టోబర్ 21 (జనంసాక్షి) : సిరికొండ మండలం రాంజీగూడ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించి, సిరికొండ మండల తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమించి బాధ్యతలను అప్పగించారు. గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. తనకు ఈ బాధ్యత అప్పగించి, పార్టీ బలోపేతానికి, గిరిజనుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సతీష్ సనా హుళ్ల సీతారాం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జనోత్సవం

కెరమెరి, అక్టోబర్ 21 (జనంసాక్షి) : కెరమెరి మండల కేంద్రంలో దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమం బుధవారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలను ట్రాక్టర్లపై ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. డీజే చప్పుళ్లు, భక్తుల కోలాహలం, మహిళల నృత్యాలతో కెరమెరి పట్టణం మార్మోగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఈ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెరమెరి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఊరేగింపు మార్గంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.పోలీసుల సహకారంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

## విధి నిర్వహణలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- మందమర్రి పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవం

రామకృష్ణాపూర్, అక్టోబర్ 21(జనంసాక్షి): దేశ రక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల పరిరక్షణతో పాటు శాంతిభద్రతల నిర్వహణలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మందమర్రి పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ పర్స రమేష్, హాజరై అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సెరిమోనియల్ గార్డ్ ఆధ్వర్యంలో గౌరవ వందనం, స్మృతి పరేడ్ నిర్వహించి అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని



కొనియాడారు. వారి త్యాగనిరతి ప్రతి పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పోలీస్ సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ నరేష్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, దేవాపూర్ ఎస్ఐ గంగారాం, రామకృష్ణాపూర్ ఎస్ఐ జాడి శ్రీధర్‌తో పాటు మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించారు.

## మాదారంలో అంబరాన్నంటిన విజయదశమి వేడుకలు

తాండూర్, అక్టోబర్ 21(జనం సాక్షి) : మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్‌షిప్‌లో విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి.



ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాల నడుమ దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడి కోదండ రామాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా (విజయదశమి) పర్వదినం రోజున ఆలయంలో శమీ పూజ, ఆయుధ పూజలతో పాటు వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజలు ఒకరికొకరు జమ్మి ఆకు (బంగారం) ఇచ్చిపుచ్చుకుంటూ, ఆత్మీయ ఆలింగనాలు చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా నిర్వహించిన జమ్మి చెట్టు ప్రత్యేక పూజా కార్యక్రమంలో సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీరమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీధర్, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్, సర్పంచ్ కుశ్నపల్లి లక్ష్మణ్, ఉపసర్పంచ్ దామోదర్, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా.. దసరా మహోత్సవం..

- ఘనంగా విజయ్ దశమి వేడుకలు
- ఆకట్టుకున్న రావణ దహన ఘట్టం
- సంబురాలకు పోటెత్తిన జనం

మావల అక్టోబర్ 22(జనం సాక్షి): జిల్లాలో దసరా వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ దసరా మైదానంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వేడుకలకు జనం భారీగా తరలివచ్చారు. ముందుగా పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం శోభాయాత్ర దసరా మైదానానికి చేరుకుంది. అక్కడ శమీ (జమ్మి) చెట్టుకు ఎంపీ, మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు పూజలు నిర్వహించారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా పండుగ సందేశమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడుస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అన్ని ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే



పాయల్ శంకర్ అన్నారు. హిందూ సంస్కృతిలో మానవతా విలువలు, విశిష్ట జీవన విధానం ఉన్నాయని, ప్రకృతి ఆరాధనకు పెద్దపీట వేయడం మన ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నా భారత్ శాంతికి ప్రాధాన్యమిస్తోందని, వసుధైక కుటుంబ భావనను చాటుతోందని తెలిపారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం, పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి వేగవంతం కావాలని ఆకాంక్షించారు. ధర్మమే అంతిమంగా విజయం సాధిస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని చెడు గుణాలను విడనాడి సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. రావణుడి అహంకారమే అతడి పతనానికి కారణమైందని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. అంతకుముందు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఉత్సవ సమితి అధ్యక్షుడు బెండ లచ్చన్న, కౌన్సిలర్ సాయి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**డైట్ కళాశాల మైదానంలో..**

సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డైట్ కళాశాల మైదానంలో నిర్వహించిన దసరా వేడుకలు అంబరాన్నంటాయి. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, సాయి మౌనారెడ్డి దంపతులు వేడుకలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్, డాక్టర్ కల్లెం భూమారెడ్డి, సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తదితరులు పాల్గొన్నారు.

## మహాగావ్ నివాసి నంగి నేహాలీకి ఘన సన్మానం

కుంటాల,అక్టోబర్ 21(జనం సాక్షి): భైంసా మండలం మహాగావ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నంగి వనిత – రాజేష్ కుమార్ దంపతుల కుమార్తె నంగి నేహాలీని బిఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. నంగి వనిత స్వగ్రామం కుభీర్ మండలం లింబా(బి) అయినందున, వారి కుమార్తె సాధించిన విజయానికి గాను ఈ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుభీర్ మండలం నిగ్వా గ్రామానికి చెందిన గుంపెట్టి కల్పన – డాక్టర్ విఠల్ కుమార్ దంపతుల కుమారుడు శివకీర్తన్ కూడా పాల్గొన్నారు. తమ ప్రతిభతో తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన నేహాలీని డాక్టర్ కిరణ్ కుమార్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- కార్మికులకు హక్కులు, సామాజిక భద్రత కల్పించాలి
- ఛలో హైదరాబాద్ మల్టిపుల్ డేస్ ధర్నా వాల్ పోస్టర్లను విడుదల చేసిన సీఐటీయూ నాయకులు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(జనంసాక్షి ):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అక్టోబర్ 25, 26 తేదీలలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మల్టిపుల్ డేస్ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ వెలిశాల క్రిష్ణమాచారి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో కలిసి ఈ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ఉద్యోగులకు పి.ఆర్.సి. అమలు చేయాలని, డి.ఏ. వర్తింపజేయాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ధర్నాలో వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అక్టోబర్ 25న పాల్గొనే కార్మికులు, ఉద్యోగులు, పారిశ్రామిక రంగ కార్మికులు, సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు పాల్గొననున్నారు. అక్టోబర్ 26న పాల్గొనే కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీలు, వైద్య ఆరోగ్య రంగ ఉద్యోగులు, పెన్షనర్లు, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో పాటు వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పాల్గొననున్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, కనీస వేతనాల సాధనకు, ఉద్యోగ భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ ధర్నాలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి శంకర్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ఉట్నూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహిస్తూ పోలీసులు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని సిఐ మాడవి ప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం రోజున ఉట్నూర్ పోలీసుల తరఫున ఘన నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసుల సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాడవి ప్రసాద్, ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణకు అంకితమైన పోలీసు అమరవీరుల ధైర్యసాహసాలు, సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారు చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల భద్రతకు అంకితభావంతో సేవలందించాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బందులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలి
- బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు ప్రతినిధి,అక్టోబర్21(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో దళితులపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష ఘటనలను బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు.ఈమెరకు ఆయన బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పై జరిగిన కుల వివక్ష తోపాటు రామానుజపూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల సుధాకర్ పై జరిగిన దాడి ఘటనలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతోపాటు బాధ్యులపై చేపట్టాల్సిన చర్యల్లో జాప్యం జరగడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.వెంకటాపూర్ మండలం లో దళితులపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించక తప్పదని ఆయన హెచ్చరించారు.



## దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పరకాల,అక్టోబర్ 21,(జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి మైదానం నందు నిర్వహించిన దసరా పండుగ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా రావణాసుర దహనం, బాణాసంచా ప్రదర్శన ప్రారంభించారు.దసరా పండుగ చెడుపై మంచి గెలుపుకు ప్రతీక అని, ఈ పండుగను ప్రజలు ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు.

## గోవిందరావుపేటలో రావణాసుర వధ

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండల వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలను మరియు రావణాసురవదా కార్యక్రమాలను ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ దసరా వేడుకలు బొడ్రాయి వద్ద నిర్వహించే కార్యక్రమాలను నిర్వహించుకోగా పసర మరియు మండల కేంద్రమైన గోవిందరావుపేటలో సాయంత్రం వేళ రావణాసురవద కార్యక్రమాలు రంగురంగుల మెరిమీట్లు కలిపే బాణసంచా పేలుళ్ల మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు. గోవిందరావుపేటలో జరిగిన రావణాసుర వధ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ హాజరు కాగా సీఐ దయాకర్ ఎస్సై తాజుద్దీన్ లు నిర్వహణ కమిటీలుపాల్గొన్నారు. జమ్మి పూజా కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో పురోహితుల పూజా కార్యక్రమాల అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. దసరా పండుగ సందర్భంగా రావణాసుర వదలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## 5వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 5వ బెటాలియన్ టీజీఎస్పీ, చల్వాయిలో అదనపు కమాండెంట్ టి. కలిదాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు అసిస్టెంట్ కమాండెంట్ అరుణ్ రాజ్ కుమార్, ఆర్ ఐ లు వెంకటేశ్వర్లు సాయిబాబు , సిబ్బంది పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

## ఘనం గా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



**వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్21 (జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో అంగరంగ వైభవంగా దసరా వేడుకలను నిర్వహించడం జరిగింది మొదట ముదిరాజు సంఘం పెద్దమనిషి సాద రమేష్ ఇంటి నుంచి బోనం తో బయలుదేరి బొడ్రాయి (గ్రామ దేవత)కు బోనం సమర్పించడం జరిగింది.అనంతరం పోషమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసి,రామాలయం లో ధ్వజం కట్టి మళ్లా బొడ్రాయి వద్ద సొరకాయ కొట్టి బొట్టు గా పెట్టుకోవడం ఆచారం గా జరుగుతుంది. అనంతరం శమీ పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించి అనంతరం జమ్మి కి ధ్వజం కట్టి జమ్మి ఆకులతో అలై బలై చేసుకొని ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్,ఉప సర్పంచ్ మోరే లింగస్వామి,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులకు తదితరులు పాల్గొన్నారు.

**ఘనం గా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. విజయదశమి రోజున పురోహితులు గిరిజరాచార్యులు మరియు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా శమీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు శమీని ఇవ్వడం జరిగింది.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్**



**ములుగు ప్రతినిధి,అక్టోబర్21(జనం సాక్షి):** అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.దేశ రక్షణ కోసం,ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు జిల్లా అధికారులతో పాటు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మాట్లాడుతూ పోలీస్ విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత,దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు.1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను పోలీసులు నక్సలిజం పైన, టెర్రరిజం పైన చేసిన కృషి దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిందని కొనియాడారు.ఇక్కడి పోలీస్ అనుసరిస్తున్న వ్యూహాలు,విధానాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసులు పుణికి పుచ్చుకున్నారని గుర్తు చేశారు. మార్చి 31 వరకు నక్సల్ రహిత దేశంగా మార్చడంలో తెలంగాణ పోలీస్ చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.